మీలో ఎవరూ విశ్వాసి కాలేడు - నేను తెచ్చిన దానికి అతని కోరికలు అనుసరించేలా చేసేంత వరకు

అబూ ముహమ్మద్ అబ్దుల్లాహ్ ఇబ్నె అమర్ ఇబ్నిల్ ఆస్ రదియల్లాహు అన్హుమా ఉల్లేఖన, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "మీలో ఎవరూ విశ్వాసి కాలేడు - నేను తెచ్చిన దానికి అతని కోరికలు అనుసరించేలా చేసేంత వరకు." [ప్రామాణికమైన హదీథు అని ఇమాం నవవీ (ర.హ) తెలిపినారు] [కితాబ్ అల్-హుజ్జహ్ లో ప్రామాణికమైన ఇస్నాద్
తో నమోదు చేసినారు:]

ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా వివరించారు: ఒక వ్యక్తి తన విశ్వాసంలో పరిపూర్ణతను పొందలేడు - అతను ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెచ్చిన ఆజ్ఞలు, నిషేధాలు మరియు ఇతర విషయాలను ప్రేమించేంత వరకు. తద్వారా అతను ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించిన వాటిని ప్రేమిస్తాడు, మరియు ఆయన నిషేధించిన వాటిని ద్వేషిస్తాడు.

https://sunnah.global/hadeeth/te/show/66535